**శ్రీ రమణ జ్యోతి**
నవంబర్ 2017

**Sri Ramana Jyothi**
November 2017

ఈ సంచికలో ...

IN THIS ISSUE ...

| | | | |
|---|---|---|---|
| **1.** | **డా॥ కే.ఎస్. గారి 43వ ప్రవచనము** | డా॥ వి. రామదాస్ మూర్తి | **3** |
| **2.** | **శ్రీ భగవాన్ పాద సన్నిధిలో** | జి. శ్రీహరిరావు | **8** |
| **3.** | **భగవంతునికి ఆశ్రయమిచ్చిన వనిత** | చావలి రమాబాల | **12** |
| **4.** | **సంకల్పస్వేచ్ఛ** | డా॥ వి. రామదాస్ మూర్తి | **15** |
| **5.** | **బ్రహ్మశ్రీ నొచ్చూర్ వెంకటరామన్ గారి పరిచయం** | . | **21** |
| **6.** | **భగవాన్ రమణుల దైవిక లీలలు** | మల్లాది ఫణిమాల | **23** |
| **7.** | **The unfathomable Sri Bhagavan** | Gudipati Venkata Chalam | **26** |
| **8.** | **Introducing Brahmasri Nochur Sri Venkataraman** | | **30** |
| **9.** | ***Saayujyam* - Absolute Union** | V. Krithivasan | **31** |
| **10.** | **Bhagavan's Grace and Name** | Sri Swami Ramdas | **35** |
| **11.** | **Siruthonda Nayanar..** | | **38** |
| **12.** | **Finding the Way Out** | | **42** |

**Karthikai Deepam Celebrations 2nd December 6.00 - 7.00 p.m. at Sri Ramana Kendram, Hyderabad.**

**డిసెంబర్ 2వ తేదీ సాయంత్రం 6 గం॥ల నుండి 7 గం॥ల వరకు శ్రీరమణకేంద్రం హైదరాబాదు నందు కార్తీక దీపోత్సవం జరుపబడును.**

శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు : కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్
(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)

**Editorial Board:** Telugu: **Dr. V. Ramadas Murthy, Malladi Phanimala, Katravulapalli Subbalakshmi**
English: **V. Krithivasan, N.S. Ramamohan, Sneha Choudhury**

# ఆధ్యాత్మికత, గర్వము, ఒకే చోట వుండజాలవు

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 43వ ప్రవచనము

(గత సంచిక తరువాయి)   తెలుగు అనువాదం: డా॥ వి. రామదాస్ మూర్తి

## దైవిక శక్తి అన్నిటిని శాసిస్తుంది

ఈ విశ్వాన్ని అదుపు చేసే దైవిక శక్తి ఒకటి వుంది. మనం అది అసాధ్యం అని భావిస్తాం. జబ్బు చేసినప్పుడు మనం డాక్టరును సంప్రదిస్తాం. నయమవుతుంది. ఒక్కొక్కసారి డాక్టర్లు లేని చోట జబ్బున పడతాం. అలాంటప్పుడు ఈ జబ్బు ఇప్పుడెందుకు వచ్చిందని బాధపడతాం. చిన్న తలనొప్పిలాంటిది మళ్ళీ మళ్ళీ వస్తుంటే కొన్నాళ్ళ తరువాత డాక్టరు దగ్గరికి వెళ్తాం. అప్పుడు అతను 'స్పెషలిస్ట్'ను సంప్రదించమంటాడు. ఏ ఆరునెలలకో అది తీవ్రమవుతుంది. అలా డాక్టర్లను మారుస్తూపోతుంటే ఒక దశలో, "నీవు అశ్రద్ధ చేశావు, జబ్బు ముదిరింది. ఆపరేషన్ చెయ్యాలి" అంటాడు. నయం కాక వ్యక్తి చనిపోతాడు. సమయానికి డాక్టరు దగ్గరికి వెళ్ళినా ఒక్కొక్కసారి నిజమైన కారణం గుర్తించలేక పోవచ్చు. గుర్తిస్తే అది భగవంతుని గొప్పదనం వల్ల జరిగిందని అనుకోవాలి. లేకుంటే మనం డాక్టరును తిట్టుకుంటూ వేరొకరి దగ్గరికి వెళతాం. అప్పుడప్పుడు మందు పనిచేయక మరో మందు ఇచ్చి వుండవలసినదని చెబుతారు. మనకు ఎలా తెలుస్తుంది, ఏ మందు ఇవ్వాలని? రోగి బాగుపడాలనే డాక్టరు మందు ఇస్తారు. అంతవరకు అతని బాధ్యత. మరి విరుద్ధ ఫలితాలు ఎందుకు వస్తాయి? డాక్టరు బ్యాండేజీ వేస్తే నయం కావాలి. మరి కాలేదంటే? శ్రీరామకృష్ణులు ఇలా అనేవారు నయం చేయడమనేది భగవంతుని చేతిలో వుంది. లేకుంటే బ్యాండేజీ వేసుకున్న వాళ్ళందరూ ఇప్పుడు బ్రతికి వుండి వుండాలి."

ఆ మాటకొస్తే, కోట్లకొలది జనం చిన్న గ్రామాలలో వుండేవారు వెంటనే డాక్టరు దగ్గరికి ఎలా వెళ్ళగలరు? ఏ మూలికలో, ఆకునో వాడి నయమవుతుందని నమ్ముతారు. ఆఫ్రికా వంటి చోట్ల 'విచ్' డాక్టర్లు వుంటారు. వాళ్ళు మందులేవీ లేకుండ జబ్బును నయం చేస్తారన్న నమ్మకం వుంటుంది. ఇక కొంతమంది చేతిబొటనవేలి స్పర్శతో అదృశ్య శక్తిని రోగిలోనికి పంపి నయం చేస్తారు. మన దేశంలో కూడ జ్ఞానులు స్పర్శ, చూపు, లేదా తమ తీవ్ర ఆలోచనతో కూడ రోగిని బాగుచేయగలవారున్నారు. కాని వారు రోగిని తమ శక్తితో నయం చేసినప్పుడు ఇతరులకు తెలియకుండ తాము ఆ బాధను అనుభవిస్తారు. శ్రీరామకృష్ణులకు, రమణ మహర్షికి, ఏసుక్రీస్తుకు జరిగినది ఇదే. ఏసుక్రీస్తు బాహాటంగానే, ''మీ పాపాలను నశింప జేయడానికి నేను వచ్చాను'' అన్నాడు.

రష్యా వాళ్ళు రూపొందించిన 'క్రిల్లియన్ ఫోటోగ్రాఫీ'' ప్రక్రియలో ఫోటో తీయబడిన వ్యక్తి చుట్టూ ఒక ప్రభ, ప్రకాశ వలయం (ఆరా) కనిపిస్తుంది. అలాంటప్పుడు ఆ శక్తి వున్న ఒకరు ఇంకొక వ్యక్తి (రోగి) బొటనవేలిని తన బొటనవేలి మీద పెడితే, 15 నిమిషాల తరువాత రోగి యొక్క బొటనవేలి 'ఆరా' తగ్గినట్లు క్రిల్లియన్ ఫోటోతో తెలుస్తుంది. ఆ శక్తి వున్న వాళ్ళు అది ఎలా జరుగుతుందంటే చెప్పరు. తాము ఏదో మేలు చేస్తున్నట్లు భావించరు కూడ. చనిపోయిన వ్యక్తి చుట్టూ ప్రభ వుండదు.

**అద్భుతాలు జరుగుతాయి**

జ్ఞానులు, ఋషుల సన్నిధిలో ఎన్నో సంఘటనలు జరుగుతాయి. తాను అద్భుతాలు చేస్తున్నట్లు ఏసుక్రీస్తుకు తెలుసా? సూర్యుడు

ఉదయించినప్పుడు కూడ ఎన్నో కార్యాలు జరుగుతాయి. సూర్యుడు, ''నేను ఉదయించాను, లేవండి'' అని తట్టి లేపడు. విశ్వానికే మూలమైన సూర్యుడు ఇవన్నీ పట్టించుకోడు. సంఘటనలు జరుగుతాయి. కాని మనం కోరిన విధంగా అవి జరగవని భగవాన్ అంటారు. నా గురువు అద్భుతాలు ప్రదర్శించకపోతే ఇతర గురువు లెవరు అద్భుతాలు చేయలేరని చెప్పలేము. దేశం నుండి దారిద్ర్యాన్ని ఎందుకు రూపుమాపగూడదు? అని అడగవచ్చు. విశ్వవ్యాప్తంగా ఎవరూ అద్భుతాలను చేయలేరు. అంతేగాకుండ ప్రతి సందర్భంలో అద్భుతాలు జరగవు. ఎవరికీ సమస్యలు వుండవని శ్రీకృష్ణుడు, శ్రీరాముడు భరోసా ఇవ్వలేదు. నీవు దేవుడిని ప్రార్థిస్తే, ఆయన సమస్యలన్నిటిని తట్టుకునే శక్తిని మాత్రం ఇవ్వగలడు.

శ్రీకృష్ణునికి అతి ప్రీతిపాత్రుడైన అర్జునుడు అభిమన్యుని మరణంతో పుత్రశోకం అనుభవించాడు. ఆ హత్య అతిక్రూరంగా జరిగింది. శ్రీకృష్ణునికి అభిమన్యునిని బ్రతికించే శక్తి లేదా? కాని అతను మాత్రం అది అంతే, అలా జరిగింది అన్నాడు. బ్రతికిస్తానని చెప్పలేదు. అదే కృష్ణుడు, ఇంద్రుని కోపాగ్నికి భయంకరమైన వర్షం పడితే, గోవర్ధన పర్వతాన్ని చిటికిన వేలిమీద ఎత్తి, ఎందరో మనుష్యులను, జీవాలను రక్షించాడు. పరీక్షిత్తు మృతిచెందిన శిశువుగా పుట్టాడు. వంశాంకుర మైన శిశువు చనిపోయి పుడితే, అక్కడ చుట్టూ వున్న ఋషులు, ఒక నిత్య బ్రహ్మచారి తాకితే శిశువు బ్రతుకుతాడన్నారు. కాని అలా ఎవరూ ముందుకు రావడానికి సాహసించలేదు. శారీరకంగా బ్రహ్మచారులే గాని మానసికంగా అలా వున్నట్లు వారికి నమ్మకం లేదు. అక్కడే వున్న శ్రీకృష్ణుడు ఏమీ అనలేదు. చివరికి, అందరూ శిశువు దేహాన్ని శ్రీకృష్ణుడు

తాకాలని కోరారు. తనంతట తాను ముందుకు రాకున్నప్పటికి, అందరూ కోరడం వల్ల దేహాన్ని తాకాడు, శిశువు బ్రతికాడు. ఇలాంటి సందర్భాలు యుగాలుగా జరుగుతున్నాయి. గురువు గురించి మనం ఏమైన ఆక్షేపిస్తే, గురువుకు ఏమీ కాదు. అది మనం ఆధ్యాత్మికంగా ఎంతటి నీచస్థాయిలో వున్నామో తెలుపుతుంది. అందుకే, మన సంగతే మనకు తెలియనప్పుడు ఇతరులను తప్పు పట్టరాదని భగవాన్ అంటారు.

శంకర భగవత్పాదులు పరకాయ ప్రవేశం చేశారు. ఒక రాజు యొక్క శరీరంలోనికి ప్రవేశించారు. మన పరిమితమైన తెలివితో మనం దీనిని నమ్మకపోవచ్చు. మరి చరిత్ర పుస్తకాలలో హుమాయున్ ప్రాణాపాయ స్థితిలో అతనిని బ్రతికించడానికి అతని బదులు బాబరు చనిపోయాడని చదివాం. అదేదో కాకతాళీయంగా జరిగిందని అనుకుంటాం కాని అలాంటివి జరుగుతూనే వుంటాయి. మన ప్రాచీన ఋషులు, జ్ఞానులు అలాంటివి ప్రదర్శించినప్పుడు వాటిని గురించి చెప్పుకోరు. కాని, ఏదో ఒక దశలో ఎవ్వరూ కాపాడలేరు. లేకుంటే అందరూ ఈ పాటికి బ్రతికి వుండాల్సిందే.

ఇది చేయాలి, ఇంకొకటి చేయాలి, అదుపులో పెట్టుకోవాలి ఇలాంటి ఎన్నో కోరికలు తలెత్తుతుంటాయి. మన కోరికలను అదుపు చేయగలిగినది భగవంతుడు ఒక్కడే. మనం మనసు మూలాన్ని అన్వేషిస్తూపోతే, మనసూ లేదు, కోరికలూ లేవని తెలుస్తుంది. అసలు మనస్సునే నశింపజేయవచ్చు. కేవలం మన ప్రయత్నంతోనే మనసును అదుపు చేయాలని చూస్తే, అది కొంతకాలంపాటే సాగుతుంది. హఠాత్తుగా ఒకరోజు విపరీతమైన కోపం వస్తుంది. కోపాన్ని తొక్కిపెట్టి వుంచడమే దానికి కారణం. పరిస్థితి ఒక స్ప్రింగ్ లాంటిది. బాగా

నొక్కిపెట్టి వుంచితే, తరువాత అది వెనక్కి తంతుంది. మంచి పుస్తకాలు చదివినప్పుడు, ఒక సినిమా చూసినప్పుడు లేదా మంచి వర్ణచిత్రాన్ని చూసినప్పుడు, మానసిక ప్రశాంతత కలుగుతుంది. కాని అది ఒక కెరటం లాంటిది మాత్రమే. సంపూర్ణ శరణాగతి చేసినప్పుడే మనసు పూర్తిగా అదృశ్యమౌతుంది. అలా మనసు పూర్తిగా నశించినప్పుడు, ఇంకేముంది, అంతా చిదానందరూపా శివోహం, శివోహం. నీవే శివుడైనప్పుడు శాంతిని అనుభవిస్తావు. ఇక దేనివల్ల ప్రభావితం కాము. కాని భగవంతుని కృప వల్ల మాత్రమే అది సాధ్యం.

ఒక ఫోటోను తీసినప్పుడు, ఒకసారి ఫిల్మ్ మీద చిత్రం ఏర్పడితే, ఆ తరువాత ఆ ఫిల్మ్ ఏమీ కాదు. దాని మీద మరేది పడినప్పటికి, ఫిల్మ్‌కు ఏ తేడా వుండదు. ఫిల్మ్ మీద మనం అనుకున్న చిత్రం పడేవరకు మాత్రం జాగ్రత్తగా వుండాలి. అలాగే, మనసు మీద భగవంతుని కృప పనిచేసిన తరువాత ఈ ప్రపంచంలో మరేదీ మనసుపై ప్రభావం చూపలేదు. *(సమాప్తం)*

*　　*　　*

**పోనాడి వెలి విషయముల**
**ప్రాణనిరోధనమున మనసు బంధించినినున్ ।**
**ధ్యానించు యోగి కాంచును**
**లోన ననూనమగు నీ వెలుఁగు నరుణాద్రీ ॥**

*(శ్రీ అరుణాచల పంచరత్నము)*

# శ్రీ భగవాన్ పాద సన్నిధిలో (At the feet of Bhagavan)

ఆంగ్లమూలం: టి.కె. సుందరేశ అయ్యర్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: జి. శ్రీహరిరావు

శ్రీ భగవాన్‌కృత అక్షరమణమాల నుండి గ్రహించిన యీ క్రింది రచనలు చదివినపుడు మన హృదయాలలో ఆ అరుణాచలుడు నిక్షిప్తుడగుట తథ్యము:

1. లో దూరి లాఁగి నీ లో గుహను జెఱగా
నమరించి తేమొకో యరుణాచలా

2. ఎవరిఁకిగా నన్ను నేలితి, విడిచిన
నఖిలము నిందించు నరుణాచలా

3. ఈ నింద తప్పు, నిన్నేటికిఁ దలపించి
తిఁక విడువారెవ రరుణాచలా

4. గిరి రూపమైనట్టి కరుణాసముద్రమా
కృపఁ జేసి నన్నేలు మరుణాచలా

5. సుఖ సముద్రము పొంగ వాఙ్మనము లడంగ
నూరక నమరు మం దరుణాచలా

6. తాఁకి కృపాకరము నను గలియకున్న
నిజము నశింతుఁ బ్రోవరుణాచలా

7. నగకు నెడము కాదు నిన్వెదకిన నన్నుఁ
గను కృపానగ వేసి యరుణాచలా

8. నీవు నే నణఁగ నిత్యానందమయముగ
నిలుచు స్థితి కరుణిం పరుణాచలా

9. మృదులతన్ నేఁ బ్రాపు లేక వాడఁగనీక
పట్టు కొమ్మయి కావు మరుణాచలా

10. రేయింబవలు లేని బట్ట బయటి యింట
రమియింపగాఁ రమ్ము అరుణాచలా

ఈ క్రింది పద్యములలో అత్యున్నతమయిన వేదాంతము నిక్షిప్తమై యున్నది:

1. కన్నుకుఁ గన్నయి కన్నులేక కను నిన్
గనువారెవరు, గను మరుణాచలా

2. తిండిని నిన్జేరి తిని తిన నా నేను
శాంతమై పోవుదు నరుణాచలా

3. తానేను దానను తత్వ మిద్దానిని
తానుగాఁ జూపింతు వరుణాచలా

4. చింతింప కృపపడ సాలీడు వలెఁ గట్టి
చెఱపెట్టి భక్షించి తరుణాచలా

స్తుతి పంచకములో రెండవది 'నవమణిమాల'. ఈ 'మణులు' వివిధ సందర్భములలో పాదగబడినవి. చదువరులు భిన్న మనస్తత్వముల వారలయిననూ, యీ 'మాల' వారి నందరినీ విశేషముగా ఆకర్షించును.

ఈ మాలలో మొదటి పద్యము నిశ్చలుడగు అరుణాచలుని నాట్య సౌందర్యమును వివరించును. రెండవ పద్యము, "అరుణాచల" శబ్దమును "సత్-చిత్-ఆనందము"తో పోల్చి అభివర్ణించును. ఇచ్చటి విశేషమేమన, యితర పుణ్యస్థలములలో శక్తి నాట్యము చేయగా

శివుడు తిలకించును. కాని, యిచ్చట, జగన్మాత (శక్తి) నిశ్చలమై శివునిలో ఐక్యమై పోవగా, అరుణాచలుడే నర్తించుట. పదికమూ, అష్టకము, తరువాతి రెండు రచనలు. వాటి స్థాయి వేరు.

'నీ కరుణ వల్ల', అని పదికము మొదలవుతుంది. ఈ పదము శ్రీ భగవాన్ మస్తిష్కములో లెక్కకు మించినన్నిసార్లు గింగుర్లెత్తగా, వారు దానిని తోసివేయ ప్రయత్నించిరి గాని ఫలితము లేక పోయెను. పదే, పదే ఆ వాక్యము వారిలో ప్రకాశించి, శ్రీ భగవాన్ దృష్టిని తన వైపు మరల్చుకొన్నది. చివరకు శ్రీ భగవాన్ రచన ఆరంభించిరి. వ్రాయుట మొదలు పెట్టగనే అద్భుతముగా పది పద్యములు జల ప్రవాహమువలె బయటకు వచ్చినవి. ఆ ప్రవాహసరళి సరియైనదని తోచిననూ, ప్రవాహము పూర్తి కాలేదని శ్రీ భగవాన్ భావించిరి. ఆ ప్రవాహమటులనే కొనసాగినది. కొత్త స్వరూపార్థములను సంతరించు కొని 'అష్టకముగా' రూపొందినది.

పదికము దివ్యానుగ్రహము కొరకు ఒనర్చిన ప్రార్థన కాగా, అష్టకము అరుణాచల మహాత్యమును బహు విపులముగా వర్ణించిన అద్భుత రచన. సచ్చిదానంద స్వరూపమయిన దివ్యాత్మ చరాచర ప్రపంచమంతటనాక్రమించు వైనము అష్టకములో వివరింప బడినది. అంతయే కాదు. ఆ ఆత్మస్వరూప మూలమునకు చేరుకొని శాశ్వత శాంతిని అనుభవించుటకై అవలంబించవలసిన పద్ధతిని, యెన్నుకొనవలసిన మార్గమును కూడా అష్టకము విశదపరుచును.

పదికములలో (10,11) పద్యములను పరిశీలించెదము:

"నేనొక అద్భుతమును చూసితిని; పర్వత రూపములోనున్న అయస్కాంతమది; మన జీవితములనే తన వైపు ఆకర్షించి లాగి

వేసుకొనును. ఒక్కసారి ఆ ఆకర్షణలో పడినచో, జీవితంలోని కష్టము లన్నియు సమసిపోవును. నిన్ను తన వైపు లాక్కుని, నిశ్చలు చేసి, నివేదించిన నైవేద్యము వలె కబళించి వేయును. ఏమి యీ అద్భుతము! మనుజులారా, యిది తెలుసుకొని మిమ్ములను మీరు కాపాడుకొనుడు. ఈ అద్భుతవే అరుణగిరి రూపంలో మీ హృదయములలో ప్రకాశించుచున్నది''.

''నాబోటివారు యెంతో మంది ఆ అయస్కాంత ఆకర్షణ కేవలం పరమాత్మ ఆకర్షణయే అని గ్రహించి తాదాత్మ్యం చెంది యున్నారు. ఈ భౌతిక ప్రపంచ జీవనం పట్ల విరక్తి చెంది, ప్రాపంచిక జీవితంలో నిమిడియున్న కష్టములు, దుఃఖములు తట్టుకొనలేక వేసారి పోయి జీవితమును అంతము చేసుకుందామనుకునేవారు, ఒక్కసారి తమలోనే అంతర్లీనమయిన యీ దివ్యమయిన ఔషధాన్ని తలచుకొనిన, బాధలన్నీ మటుమాయమగును. ఆ దివ్యౌషధమే అరుణాచలము. *(సశేషం)*

*　　*　　*

**మనసు నీ కల్పించి య**
**రుణాద్రి సర్వమును నీదు రూపుగ నెపుడున్ ॥**
**గనుచు ననన్య ప్రీతిన్**
**నిను గొలువ జయించు మునిఁగి నీ సుఖమందున్ ॥**

*(శ్రీ అరుణాచల పంచరత్నము)*

# భగవంతునికే ఆశ్రయమిచ్చిన వృద్ధ వనిత

- చావలి రమాబాల

అద్భుతమైన శిల్పకళలతో కూడిన బృహదీశ్వరాలయము అనెడి ప్రసిద్ధ శివాలయము 11వ శతాబ్ది యందు రాజరాజచోళునిచే తంజావూరులో నిర్మింపబడినది. 218 అడుగుల ఎత్తైన ఈ ఆలయ గోపురము అన్ని ఆలయ గోపురములలో పెద్దది. ఈ ఆలయ నిర్మాణములో శిల్పులు రాతిపలకలు కదలకుండా అమరునటువంటి ప్రక్రియను వాడిరి. గ్రానైట్ రాళ్ళను ఆకారమునకు కావలసినట్లు మలచి, పాలిష్ చేసి ఖచ్చితముగా అవి రాతికి, రాతికి మధ్యలో ఖాళీ లేకుండా సమముగా అమరునట్లును, అదే సమయములో కట్టడ నిర్మాణములో లోపము లేకుండునట్లును చేసిరి.

ఈ ఆలయమున అత్యంత పెద్దదైన నంది ఉండుట గర్వకారణము. ఈ ఆలయ శివలింగమే 18 అడుగుల ఎత్తైనది. అందువలన ఈ లింగమునకు బృహదీశ్వరలింగమని పేరు వచ్చినది. వందలాది ఏనుగులు సమీపమున ఉన్న రాతి గనుల నుండి రాళ్ళను మోసుకొని వచ్చెడివి. 90 టన్నుల బరువు వుండెడి రాతిని లాగుకుని వచ్చుటకు ఆరు కిలోమీటర్ల దూరము నుండి అనుకూలమైన వాలు మార్గమును వేసినారు. గర్భగుడిలోని విగ్రహ పైకప్పులో ఉండెడు అందమైన విమాన గోపురమునందు సరిగ్గా అమర్చుటకు ఆ రాతిని వాడినారు. ఈ ఆలయము చాలా విశాలవంతమైనది.

రాజరాజ చోళుడు గొప్ప శివభక్తుడు. ఆలయ నిర్మాణము క్రీ॥శ॥1010 యందు పూర్తి అయినది. ఈ కార్యసిద్ధితో రాజు ఆహ్లాద భరితు డాయెను. ఈ తరుణంలో భగవంతుడైన శివుడు తన లీలను

ప్రదర్శింప తలచి, ఒక నిగూఢమైన నిజమును రాజునకు తెలియపర్చ తలచెను. రాజు తానే ఈ పృథివిలో శివునకు అంత గొప్ప ఆశ్రయము కల్పించెనని భావించునట్లు చేసెను. తాను సాధించిన కార్యమునకు పొంగిపోవు చుండగా రాజుకు ఒక రాత్రి విచిత్రమైన కల వచ్చెను. ఆ కలలో శివుడు తనకు ఆశ్రయము కల్పించినది నిజముగా ఒక వృద్ధురాలని రాజుకు చెప్పెను. రాజు ఆశ్చర్యచకితుడై లేచెను.

రాజు అసలు జరిగినది ఏమిటి అని ఆలోచించక ఆ కలను విస్మరించెను. కాని రాజుకు ఆ కల మరల వచ్చెను. అప్పుడు రాజుకు ఆ వృద్ధురాలు ఎవరు? ఏమి జరిగినది? శివుడు ఆమెయే తనకు ఆశ్రయమిచ్చినది అని చెప్పుటకు ఆమె ఏమి చేసినది, అను ఆత్రుత కల్గెను.

రాజు తన మంత్రులను, సలహాదారులను అడిగెను. ఎవరూ ఆయనకు సహాయపడలేరు. ఆఖరికి రాజు స్థపతి (అనగా ముఖ్య శిల్పుని) అతని బృందమును పిలిచి వారికి తన కలను వివరించి, ''మీకు దీని అర్థము తెలియునా'' అని అడిగెను.

అది వినగానే స్థపతి చలించినవాడై, కన్నీటి పర్యంతమై గుర్తుంచు కొనవలసిన ఈ కథను రాజుకు చెప్పెను. ''ఓ రాజా! భగవంతుని ఆటలు నన్ను మైమరపించినవి. మేము చాలా సంవత్సరములుగా శిల్పములను చెక్కుటలో కష్టపడునప్పుడు ఒక వృద్ధురాలు రోజూ మమ్ములను కలిసెడిది. ఆమె చాలా పేదది. అయినను గొప్ప భక్తి కలది. రోజూ ఆమె పెద్ద మొత్తములో మజ్జిగ తెచ్చి మా కందరికి మధ్యాహ్న సమయములో పంచెడిది. ఆమె మా పనిని అభినం దించెడిది. మరియు సాక్షాత్తు శివుని ఆలయ నిర్మాణము చేయుటకు

మేమందరము ఎంతో అదృష్టవంతులము అని చెప్పెడిది. ఆలయ నిర్మాణము ముగియుటకు ముందు ఆమె గతించినట్లుగా మాకు తెలిసినది. ఆమె, కుంబాభిషేకము చూచుటకు లేదే అని మేమెంతయో విచారించితిమి. ఆమె జ్ఞాపకమును ఎటులైనను గౌరవించ వలయునని మేము భావించితిమి. అందుచేత మాకు మజ్జిగ పంచునప్పుడు రోజూ ఆమె కూర్చునే పెద్ద రాయినే దేవాలయ విమానముగా మలచితిమి. ఒకే గ్రానైట్ రాయితో కూడిన అద్భుత విమానమే శివునిపైన వున్నది'' అని చెప్పెను.

రాజు భగవంతుని మాటలు అర్థము చేసుకున్నవాడై వినమ్రుడై, శివునికి గొప్ప ఆశ్రయమునిచ్చిన భాగ్యము ఎవరో తెలియని వృద్ధ స్త్రీకి మాత్రమే దక్కునని భావించెను. భగవంతుని లీలలు వర్ణించుట మనకు సాధ్యము కాదు. భగవత్ సేవ యందు ధనిక, పేద భేదము లేదు.

శ్రీరమణార్పణమస్తు

**బలహీనులైనవారికి**
**బలమీవని శ్రుతులు నొక్కి పలికిన పలుకుల్ ।**
**తలపోసి కర్ణధారిగ**
**నిలబడి యీ కలము దరికి నీడ్వవె రమణా ॥**

*(సూరినాగమ్మ గారి “విన్నపము”)*

# సంకల్ప స్వేచ్ఛ

('మౌంటెన్ పాత్' - అక్టోబర్-డిసెంబర్, 2008 (సంపుటి 45, సంచిక 4) లో శ్రీ జాన్ గ్రైమ్స్ "ఫ్రీ విల్" అన్న శీర్షికతో రచించిన వ్యాసం నుండి ఎన్నుకొనబడిన భాగాల అనువాదం)

- డా. వి. రామదాస్ మూర్తి

## స్వేచ్ఛ ఉందా?

వ్యక్తికి వున్న సంకల్ప స్వేచ్ఛ గురించి, అంతకు పూర్వమే అతని విషయంలో నిర్దేశింపబడిన నిర్ణయాలను గురించి, రమణ మహర్షి యొక్క అభిప్రాయాలు చాలా ఆశ్చర్యకరంగా వుంటాయి. మహర్షి ఉద్దేశంలో సాధారణ స్థాయిలోని వ్యక్తులు పుట్టుక నుండి మరణం వరకు పూర్వమే నిర్దేశింపబడిన కొన్ని కార్యకలాపాలు జరుపుతూ, నిర్ణయించబడిన అనుభవాలను పొందుతారు. అవన్నీ కూడ అంతకు ముందు చేసిన కర్మలు, చేసుకున్న ఆలోచనల ఫలితాలే. వ్యక్తి విషయంలో ఏదైనా స్వేచ్ఛ వుందని అనుకొంటే అది నిజానికి తాను కర్త కాదని, అనుభవించే వాడూ కాదని గట్టిగా గుర్తించడం ఒకటి మాత్రమే. అసలు ఆత్మయొక్క అవగాహన కలిగినప్పుడు, 'స్వేచ్ఛ', 'పూర్వ నిశ్చితం' అన్న మాటలు విలువను కోల్పోతాయి. ఎందుకంటే, ఆత్మ కర్మలు చేయదు, అనుభవం పొందదు; అటు స్వేచ్ఛగా వుండదు, బంధింపబడదు. ఆత్మకు ఎప్పుడూ, ఏమీ జరగదు. అలాంటి పదాలు, భావాలు ఈ విషయంలో అర్థరహితాలు.

అయితే, మానవులందరూ ఏ విధంగా కూడ తప్పించుకోలేని విధి ప్రభావితులేనా, లేదా భవిష్యత్తు గురించిన స్థితిగతులను సృజించుకునే శక్తి మనకు నిజంగా వుందా? సామాన్యుడిని మొదలుకొని తత్వవేత్తలు,

వేదాంతులను కూడ ఈ ప్రశ్న అనాదినుండి పీడిస్తూనే వుంది. మహర్షితో జరిపిన తన సంభాషణలలో తేలిన కొన్ని విషయాలను ఆర్థర్ ఆస్బార్న్ ఇలా చెప్పారు. "జీవితంలో ఏది జరగాలని వుందో అది తప్పక జరిగి తీరుతుందని మహర్షి ఒక రాజీలేని ధోరణిలో తమ బోధనల ద్వారా తెలిపేవారు. కాని అదే సమయంలో, జరిగే ప్రతి విషయమూ ప్రారబ్ధాన్ని అనుసరించి, కారణ-ప్రభావాల బేరీజు పట్టికలో నిర్దేశించిన ప్రకారం ఒక చట్టాన్ని బోలిన కఠిన రీతిలో సంభవిస్తుందని కూడ బోధించారు. మహర్షి మాత్రం ఈ సంకల్ప స్వేచ్ఛ, విధి, వీటికి సంబంధించిన చర్చల్లో తలదూర్చేవారు కాదు. ఎందుకంటే, మానసిక స్థాయిలో ఆలోచించినప్పుడు ఈ రెండు సిద్ధాంతాలూ వ్యతిరేకవాదనలుగా అనిపించినప్పటికీ, అవి రెండూ సత్యాన్ని ప్రతిఫలించేవిగా వుండవచ్చు. ఎవరు విధిబద్ధులో, ఎవరికి సంకల్ప స్వేచ్ఛ వుందో, నీవే కనుక్కోమనేవారు".

## ప్రత్యేక వ్యక్తిత్వ భావన

అద్వైత దృష్టితో చూసినప్పుడు సంకల్ప స్వేచ్ఛ, విధినిశ్చితం అన్న ఈ ప్రశ్నలకు తావులేదు. కాని ప్రత్యేక వ్యక్తిత్వం అన్న భావన వున్నంత కాలం, సంకల్ప స్వేచ్ఛ వ్యక్తికి వుందా, లేదా అని ఊహించుకోవడం జరుగుతూనే వుంటుంది. అసలు మూర్తిమంతమన్నదే ఒక భ్రమతో కూడిన భావన. ఈ పరిస్థితి ఎలా వుంటుందంటే, రేడియో సంగతి తెలియని వాళ్ళు రేడియోలో వున్న వ్యక్తి పాటను ఒకే రకంగా ఎందుకు పాడాలి, కొద్దిగా మార్చుకోలేడా అని చర్చించడం లాంటిది. అసలు విషయం ఏమిటంటే ఆ డబ్బాలో మనిషి ఎవ్వరూ వుండడని గుర్తించక పోవడం కారణం. అలాగే, అహంతకు స్వేచ్ఛ వుంటుందా అన్న ప్రశ్నకు

అహంత అంటూ ఒకటి లేదన్నదే జవాబు. అందుకే ఇలాంటి ప్రశ్నలను ఎదుర్కొన్నప్పుడు కూడ భగవాన్ ''అసలు సంకల్ప స్వేచ్ఛ వున్నదని గాని లేదా తాను విధి బాధితుడనుకునేవాడు గాని ఎవరు'' అని ఎదురు ప్రశ్న వేసుకోమనేవారు.

మరొక సందర్భంలో మహర్షిని ఆస్బార్న్ ఇలా ప్రశ్నించారు: ''మనిషి జీవితంలో అతడు జన్మించిన దేశం, జాతీయత, కుటుంబం, వృత్తి, వ్యాపకం మొదలైన ప్రధాన విషయాలు మాత్రమే ఈ ప్రాచీన కర్మల ఫలితంగా పూర్వమే నిర్ణయింపబడుతుందా? అతి చిన్న విషయాలు, అంటే, ఒక కప్పును చేతిలోనికి తీసుకొనడం, ఒక గదిలో నుండి మరొక గదిలోనికి వెళ్ళడం మొదలైన వాటి విషయంలో కూడ పుట్టుకకు ముందే నిర్ణయం జరిగి వుంటుందా?'' మహర్షి ప్రతి సూక్ష్మ విషయం, చర్య, ప్రతి చిన్న అనుభవం అన్నీ పుట్టుకకు ముందే నిర్ణయింపబడి వుంటాయని జవాబు ఇచ్చారట. ''అయితే, ఈ మనిషి అనేవాడికి బాధ్యత అంటూ ఏమి వుంటుంది, ఏ సంకల్పం విషయంలో స్వేచ్ఛ వుంటుంది'' అని ఆస్బార్న్ తిరిగి అడిగితే, మహర్షి జవాబు ఇలా వుంది: ''అసలు శరీరం యొక్క ఉనికి ఎందుకు ఏర్పడింది? జీవితంలో ఏమి చేయాలని నిర్ణయింపబడివుందో వాటిని నిర్వర్తించడానికే. ఇక స్వేచ్ఛ మాటకు వస్తే, మనిషి తాను శరీరం కాదన్న భావన ఏర్పరచుకొనడానికీ, తన చర్యల ఫలితంగా ఏర్పడే సుఖ, దుఃఖాలకు చలించక, నిశ్చలంగా వుండడానికి, స్వేచ్ఛ అతనికి ఎల్లప్పుడూ వుండనే వుంటుంది''.

రమణ మహర్షిని తనతో కూడ మదురైకి వాపసు తీసుకెళ్ళాలన్న ఉద్దేశంతో వారి తల్లి తిరువణ్ణామలై వచ్చి ఆ కోరికను వెలిబుచ్చారు. దానికి జవాబుగా మహర్షి ''సర్వవ్యాపకుడైన సృష్టికర్త ప్రతి జీవిని తన

ప్రారబ్ధ కర్మ (పూర్వ కర్మ)ను అనుసరించి, దానికి తగినట్లుగా అతని చేత పాత్రను పోషింపజేస్తాడు. ఏది జరగగూడదని విధించబడిందో, ఎంత గట్టిగా ప్రయత్నించినప్పటికీ, అది జరగదు. ఏది జరగాలని నిశ్చయింపబడి వుందో, ఆపడానికి ఎంత ప్రయత్నించినప్పటికి, జరిగి తీరుతుంది. ఇది తథ్యం. అందుకే వూరికే వుండడమే ఉత్తమం'' అన్నారు.

## విరుద్ధ దృక్పథమా?

దీన్ని ఎలా అర్థం చేసుకోవాలి? రమణులు తమ స్వానుభవ దృక్కోణం నుండి, తమ స్వంత వాక్యాలలో ప్రారబ్ధ సిద్ధాంతాన్ని బలపరిచారని చెప్పవచ్చు. సహజ విశ్వాసానికి బహు విరుద్ధంగా కనిపించే ఆ దృక్పథాన్ని అంత ఖచ్చితంగా వెలిబుచ్చడం అమిత భయాందోళనలను కలిగించి, నమ్మశక్యం లేనిదిగా అగపడుతుంది. కాని వారు మాత్రం ''ఈ విషయాన్ని అంగీకరించడం, లేదా దాని నుండి విభేదించడం అన్నది నీ మీద ఆధారపడిలేదు. నీకు వున్న స్వేచ్ఛ ఒక్కటే. మనసును అంతర్గతం చేసి అక్కడే అన్ని కర్మలను త్యజించడం మాత్రమే'' అని నిష్కర్షగా చెప్పారు.

మరొకసారి, ''నేను వ్యక్తిని అన్న భావన వున్నంత వరకు, సంకల్ప స్వేచ్ఛను గురించిన ఆలోచనలు అల్లుకుని వుంటాయి. అందుకే ఆధ్యాత్మిక గ్రంథాలు కూడ దీనిని గుర్తించి స్వేచ్ఛా సంకల్పాన్ని గురించిన కోరికను సరియైన మార్గంలో నడపాలని సలహాలను ఇస్తాయి. ఎవరికి సంకల్ప స్వేచ్ఛ వుంది, లేదా ఎవరు పూర్వనిశ్చిత నిర్ణయాలకు బద్ధులు అనే విషయాన్ని శోధించు. అలా చేస్తే, ఆ రెండు అభిప్రాయాలు కూడా అధిగమింపబడతాయి. ఈ ప్రశ్నలు ఎవరికి

ఉదయిస్తున్నాయో తెలుసుకో. దాన్ని ఆకళింపు చేసుకుని శాంతచిత్తంతో వుండు'' అని సూచించారు.

సంకల్ప స్వేచ్ఛ అనే సమస్య సృష్టికర్తయైన దేవుడిని ఒక విధమైన దిక్కుతోచని పరిస్థితిలోనికి నెట్టుతుందని వేదాంతుల అభిప్రాయం. దేవుడు మనిషికి సంకల్ప స్వేచ్ఛను ప్రసాదించివుంటే దేవుడిని సర్వశక్తి మంతుడిగా, సర్వజ్ఞుడిగా భావించలేము. మనిషికి సంకల్ప స్వేచ్ఛ లభిస్తే, ఏమి జరుగుతుందో దేవుడికి తెలియదు. ఎందుకంటే, ఏమి జరిగేదీ జనం యొక్క సంకల్పం మీద ఆధారపడి వుంటుంది. ఏ విషయం పైన కూడ భగవంతుడికి అదుపు వుండదు. కారణం ఏమిటంటే, అప్పుడు మనిషికి పరిస్థితులను మార్చే శక్తి వుంటుంది గనుక. అలా కాకుండ, దేవుడు సర్వజ్ఞుడు, శక్తిసంపన్నుడు అయితే, అన్నింటి మీద తన అదుపును వుంచుకుంటే మనిషికి సంకల్పించుకునే స్వేచ్ఛ వుండదు. ఏది ఎలా జరిగితే అలా నడచుకొనవలసి వస్తే దేవుడు నమ్మశక్యంకానంతగా క్రూరుడు, చపలచిత్తపరుడు అని భావించ వలసి వస్తుంది. సాధువులు, ఆధ్యాత్మిక గ్రంథాలు, మానవుడిని మంచి వాడిగా బ్రతకమని సలహా ఇస్తాయి. కాని విధిని మార్చే శక్తి అతనికి లేదంటే అది క్రూరత్వమే అనిపిస్తుంది.

## సమన్వయం

మరి, పరిస్థితిని సమన్వయపరచుకొనడం ఎలాగ? ఉదాహరణకు, చిత్రీకరించబడుతున్న సినిమాలో ప్రతి (నటి) లేదా నటుడు తనకు నిర్దేశించబడిన పాత్రను పోషిస్తారు. ఆ పాత్రలో ఎలా నటించాలో అంతకు ముందే వ్రాసి తయారుచేయబడిన ప్రణాళికను బట్టి వుంటుంది. ఆ నిర్దేశిత పాత్రను నటుడు ఆ విధంగా మాత్రమే

నటించాల్సి వుంటుంది. కాని చిత్రీకరించిన తరువాత ఏ మార్పూ చేయలేడు. నటుడు అలా పాత్రలో లీనమై నటిస్తాడే తప్ప అందులో తన పాత్ర యొక్క స్వభావం, దాని ఫలితాలతో ప్రభావితుడు కాడు. ఎందుకంటే తాను నటించేది ఒక పాత్రయేనని అతనికి తెలుసు. తెర మీద పాత్రధారి అయిన నటుడు పుట్టవచ్చు లేదా మరణించవచ్చు. చిత్రంలో అగ్ని ప్రమాదాలు, వరదలు మొదలైన దృశ్యాలు చేర్చబడి వుంటే కూడ తెర కాలదు, తడవదు. అంటే అలాంటి సంఘటనల వల్ల తెర ప్రభావితం కాదు.

అలాగే, నిత్యసత్యమై, మరణంలేని ఆత్మతో తన ఏకీకృతాన్ని గుర్తించిన మనిషి ఈ జీవన నాటకరంగంపై తన పాత్రను ఏ విధమైన భయం, ఆందోళన, ఆశ, వ్యసనాలకు లోనుకాకుండ తాను పోషించ వలసిన పాత్రను నిర్వహిస్తాడు. మనిషి తాను చేయాల్సిన కర్మలు, కర్తవ్యాలు, అన్నీ ముందే నిర్ణయింపబడి వుంటే, తాను, తన ఉనికి, సత్యమన్నది ఇక ఎక్కడ అని భావిస్తాడు. ఈ ఆలోచనాధోరణి ఒకే ప్రశ్నకు దారి తీస్తుంది: మరి నేనెవరు? ఆలోచనలు జరిపి, నిర్ణయాలు తీసుకునే అహంత యథార్థం కానప్పుడు, అదే సమయాన నేనంటూ వున్నానని తెలిసినప్పుడు, 'నేను' అన్నది నిజంగా వున్నానా? రమణ మహర్షి ప్రబోధించిన అన్వేషణామార్గంలో మానసిక స్థాయిలో ఇలా ఆలోచనాసరళి సాగడం ప్రాథమిక దశ మాత్రమే. కాని అసలైన ఆత్మాన్వేషణకు ఈ ధోరణి సుగమం చేస్తుంది. అది: "మనకు ఏమి జరుగుతుందో దానికి ఇతరులు బాధ్యులు కారు. ఏది ఏ రకంగా జరిగినా సరే, ఫలితాలు ఎట్లాగున్నా సరే, వాటికి వారు పనిముట్లు మాత్రమే".

# బ్రహ్మశ్రీ నొచ్చూర్ వెంకటరామన్ గారి పరిచయం

శ్రీ రమణ చరణతీర్థులైన శ్రీ నొచ్చూర్ వెంకటరామన్ గారు హైదరాబాదు శ్రీ రమణకేంద్రము నందు అరుణాచల పంచరత్నముపై డిసెంబరు 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఆంగ్లమునందు ప్రవచించెదరని తెలియచేయుటకు సంతోషించుచున్నాము. శ్రీ నొచ్చూర్ వెంకటరామన్ గారిని పరిచయం చేయు అవసరము లేకున్నను, వారు హైదరాబాదు శ్రీ రమణకేంద్రమునకు మొదటిసారిగా వచ్చుచుండుటవలన ఈ వివరణ ఇచ్చుచున్నాము.

వారు తమ ఉనికిని మరియు జీవితమును శ్రీరమణులకే అర్పణము గావించిరనుటలో అతిశయము లేదు. నొచ్చూర్ వెంకటరామన్ గారు తమ పదమూడవ ఏట శ్రీరమణుల గురించి విని ఆ చిన్న వయసు నందే భగవానుల అనుగ్రహమనెడి వలయందు చిక్కుకుని, తమ పద్దెనిమిదవ ఏటినుండి రమణుల బోధలపై మళయాళము నందు, తన మాతృభాషయైన తమిళమునందు, తదుపరి ఆంగ్లమునందు ప్రవచనములు ఇచ్చుట ప్రారంభించిరని శ్రీరమణాశ్రమమునకు చెందిన శ్రీ కే.వి.ఎన్.గారు తెలియచేసిరి. వీరు సంస్కృతము నందలి దాదాపు అన్ని వేదాంత గ్రంథముల సారమును లోతుగా పఠించటమే కాక, మళయాళ, తమిళములలోని అనేక వేదాంత గ్రంథములు పఠించిరి. బహుముఖ ప్రజ్ఞతో మరియు అనితర జ్ఞాపకశక్తితో మూడు భాషలయందు, శ్రోతలకు అర్థమగురీతిలో ప్రవచించగల నేర్పరి.

శ్రీ నొచ్చూర్‌గారు 'రమణుల బోధ' అనెడి జ్ఞానాంజనముతో జ్ఞాన నేత్రము వికసించినవారై పూర్తిగా రమణులకు శరణాగతి చెందిరి.

భగవాన్ పలికిన ప్రతిమాటను తారకమంత్రముగా భావించి, వాటిని లోతుగా అధ్యయనం చేసిన ధన్యజీవి. వేదికనలంకరించినప్పుడు, సర్వము పరిత్యజించిన యోగివలె ఉండి, తాము చదివినది చెప్పినట్లుకాకుండా, అంతరంగమునుండి ప్రసంగించునట్లుండును. వీరి రచనలు కూడా అంతే.

సాధకులందరు వీరి ప్రవచనములు విని సాధనామార్గమునందు పురోగమించాలని కోరుతూ, శ్రీరమణ భక్తులందరినీ ఈ ప్రవచనములకు ఆహ్వానించుచున్నాము.

శ్రీ నొచ్చూర్ వెంకటరామన్ గారి అరుణాచల పంచరత్న ప్రవచన వివరాలు:

ఆదివారం: డిసెంబర్ 10వ తేదీ - ఉదయం 9.30 - 10.30 వరకు

డిసెంబరు 11వ తేదీ - 14వ తేదీ

ఉదయం 8.00 - 9.00 వరకు

వేదిక: శ్రీరమణ కేంద్రము, తిలక్‌నగర్ జంక్షన్, శివమ్ రోడ్, బతుకమ్మ కుంట, హైదరాబాద్.

పాలకవర్గం

శ్రీరమణకేంద్రము

హైదరాబాద్

# భగవాన్ రమణుల దైవిక లీలలు

- మల్లాది ఫణిమాల

## ౨. సులభమైన న్యాయము

వేరు వేరు పదార్థములను రుబ్బుతూ అందుకు చాలా బరువైన పాత్రమును తరచు వాడుటవలన భగవాన్ వేళ్ళు బాగా నొప్పితో కూడిన వాపును కలిగియుండుట గమనించిన విశ్వనాథస్వామి కొన్నిరోజులు భగవాన్‌ను రుబ్బుట మానమని ప్రాధేయపడిరి. భగవాన్ అతని విన్నపము వినక రుబ్బుటను కొనసాగించిరి. ఒక రోజు విశ్వనాధస్వామి ఉదయము చాలా తొందరగా లేచి భగవాన్ వంటశాలకు వచ్చుటకు ముందే అన్నియు రుబ్బుట పూర్తి చేసిరి. భగవాన్ వచ్చి "విశ్వనాథా! ఈ రోజు నీవే పనంతయు ఎందుకు చేసితివి" అని అడిగిరి. "నొప్పితో కూడిన వాపు కల ఆ వేలితో మీరు రుబ్బుట నేనెంత మాత్రము చూడలేకుంటిని. మీరు వంటశాలకు వచ్చుటకు ముందే పని పూర్తి కాకున్నచో మిమ్ములను పనిచేయకుండా దూరముగా నుంచలేనని నాకు తెలియును. అందు వలన నేను మీరు వచ్చుటకు ముందే పని అంతయు పూర్తి చేసితిని" అని విశ్వనాథస్వామి చెప్పిరి.

"చూడు, మొదటి రోజులలో నేను భిక్ష కోసం బయటికి వెళ్ళేవాడిని. ఆశ్రమము ఏర్పడిన పిదప నేను ఇక్కడ కూర్చుని ఉచితముగా భోజనము చేయుచుంటిని. అందువలన నేను వంటశాలయందు పనిచేసి నాకు భోజనము సమకూర్చుచున్న ఆశ్రమమునకు ఈ విధముగా బదులు తీర్చుటకు నిర్ణయించుకుంటిని. ఈ రోజు నా పని అంతయు నీవు చేసితివి. అందువలన నేను భోజనము చేయుట న్యాయము కాదు. నేనే వేరేదైనా పనిచేయవలసియున్నది. నీవు నా

పనిచేసితివి కనుక ఈ రోజు నీ బట్టలు నన్ను ఉతకనీయుము'' అని భగవాన్ చెప్పిరి. విశ్వనాథస్వామి భగవాన్ పడిన బాధకు, వారి న్యాయ నిర్ణయమునకు ఆశ్చర్యచకితులైరి.

### 3. శివ శివా!!

ఒకసారి వేలచ్చేరి మణి అయ్యర్ గారి కుటుంబ సభ్యులందరూ శ్రీ శృంగేరి జగద్గురు స్వామిజీ నుంచి ఉపదేశము పొందుటకు శృంగేరి వెళ్ళారు. ''భగవాన్ మాత్రమే నా గురువు. నేను వారి నుంచి మాత్రమే మంత్రోపదేశమును పొందుదును,'' అంటూ మణి అయ్యర్ శృంగేరికి వెళ్ళలేదు. వారు తిరువణ్ణామలై వచ్చిరి. మణి అయ్యర్ భగవాన్‌ను మంత్రోపదేశమును చేయమని కోరిరి. భగవాన్, ''ఆత్మ విచారమే ఉత్తమమైన మంత్రమని'' చెప్పిరి. కాని మణి అయ్యర్ తాననుకున్నది పొందదల్చిరి. తనకు కావల్సినది పొందుటలో ఆయన చాలా ధృడముగా వ్యవహరింతురని ఆయనకు పేరు కలదు. అసలు ఆయన ముద్దు పేరు ''పోకిరిమణి'' (రౌడీమణి). అతని పేరుకు తగ్గట్లే మణి అయ్యర్ ధైర్యముతో కూడిన తెగువను ప్రదర్శించిరి. ఆయన భగవాన్ పాత హాలు నుండి బయటకువచ్చు సమయమునందు, గుమ్మము వద్ద అడ్డముగా నిలబడి, తమకు మంత్రోపదేశము చేయనిదే భగవాన్‌ను బయటకు వెళ్ళనీయనని చెప్పిరి. భగవాన్ మణి అయ్యర్ భుజముపై తట్టి, చేతులను కుదుపుతూ, ''నీవు ఎందుకు ఇలా నటించుచున్నావు? కదలక, నిశ్చలముగా కూర్చుని ''శివ శివా!'' అని ఎందుకు జపించవు?'' అనిరి. వెంటనే మణి అయ్యర్ భగవాన్ పాదములపైబడి 'శివ శివ' అని జపించుట ప్రారంభించిరి. తమ గురువైన భగవాన్ నుండి ఈ మంత్రమును పొందుటతో ఉత్తేజముతో నిండినవారై, ఆ క్షణము నుంచి

‘శివ శివా’ అనెడి మంత్రము నిరాటంకముగా జపించుట ప్రారంభించిరి.

కొన్ని సంవత్సరములు గడిచినవి. తమ అంత్యకాలము సమీపించినదని మణి అయ్యర్‌కు తోచినది. ఆయన తిరువణ్ణామలై వెళ్ళి, కొన్ని రోజులు భగవాన్‌తో గడిపిరి. ప్రతిరోజు, ఆయన హాలునందు నేలపై, ‘శివ, శివా’ అని జపించుచూ పొర్లెడివారు. భగవాన్ ఆయనను ఈ కఠినతరమైన ప్రదక్షిణను ఆపుటకు ప్రయత్నించగా, కన్నీటితో, “భగవాన్! మీ పట్ల నాకు గల కృతజ్ఞతను తెలియచేయుటకు నాకు తెలిసిన మార్గము ఇదొక్కటే. దయచేసి నన్ను ఆపకండి. ఇది నా పూజగా గ్రహించండి, నా గురుదేవా!” అని మణి అయ్యర్ భగవాన్‌ను ప్రార్థించిరి.

ఇంటికి వచ్చిన పిమ్మట మణి అయ్యర్ తన భార్యతో, “నాకు చివరి ఘడియలు సమీపించినవి. ఏమీ భయపడనవసరం లేదు. నేను భగవాన్‌తో గడుపుటకు వెళ్ళుచుంటిని. ఒంటరినైతినని చింతింపవలదు. నీవు నన్ను నలభైరోజులలో కలిసెదవు. భగవాన్ నాకు ఆ నమ్మకమును ఇచ్చిరి” అని చెప్పిరి.

మణి అయ్యర్ మాటలు ఖచ్చితమని నిరూపించబడినవి. కొద్ది కాలమునకే ఆయన అరుణాచలేశ్వరుని యందు ఐక్యమొందిరి. నలభై రోజుల తరువాత ఆయన భార్య ఆయనను అనుసరించిరి.

*సర్వం శ్రీ రమణార్పణమస్తు*

# The unfathomable Sri Bhagavan

Gudipati Venkata Chalam

(Translated from Telugu by G.Srihari Rao)

It is not possible for others to understand the state of the great ones who have realised the Self. Their conduct in day-to-day life will be distinct and different. It is not just that. The living style and teaching methods will be significantly different from one realised soul to another. Some choose to live in the society, groom disciples and live in their Ashrams. Some move about relentlessly. Some sing; some argue; some teach and some are silent. Some are altogether invisible. Some get into conflicts and become targets of public ire. But nothing affects them. They are steadfast in their speech and actions. Some are respected and some are blamed.

When the whole thing is analysed, it becomes clear that this dichotomy is not of their making but is the will of the Lord. They are completely insulated from whatever happens to them and whatever happens around them. They are beyond the comprehension of ordinary beings. This is because the mortals act as per the dictates of the mind. Due to this, ordinary folk can understand each other at least to some extent. But the minds of the Jnanis, are totally annihilated and they behave altogether differently. There will be several contradictions in their relationships and life's incidents. There will be perceivable reasons for some of their actions and none for some others. Some of their actions will appear to be either those of a mentally deranged person or of a despotic dictator. They are unaffected by the consequences of their actions. The yogi of Vakkalanka used to kick anybody in the chest who approached him. Nobody used to retaliate. The pain and humiliation are only for those who

are kicked. But if someone were to beat the yogi, he would not even know that he was beaten.

There are so many things in Bhagavan's life which are beyond comprehension. Those who do not believe that Bhagavan is beyond all dualities and that he is the very Lord of the Universe, cannot understand him even a bit, because he is not an ordinary mortal. It is sheer ignorance to look for reasons or to criticize him for the contradictions one sees in him. Bhagavan used to speak and act in a fashion that is relevant to a person or a situation.

We cannot make any statement regarding the relationship between Bhagavan and what goes on around him. There is a relationship and there is not. Do we say that there is a relationship between the Lord and the atrocities that take place in the world? The ashram authorities and the ashram inmates used to do several things, knowing fully well that Bhagavan did not approve of them. Bhagavan never noticed them till he saw with his own eyes or heard with his own ears. On occasions he chose to keep quiet. When visitors reported to Bhagavan about what they thought were atrocities, the partiality, the extraction of money and other unfair things, he is reported to have reacted as, "Why did you come here? Have you come all the way to identify and rectify the mistakes being committed in the Ashram? Is there nothing to reform in your own place? Why don't you attend to the purpose for which you have come?"

When the complaint was that there was misappropriation of money and that the primary objective seemed to be making money, Bhagavan is said to have responded, "They came for the sake of money. If you too have the same objective, join them. Maybe they will give you a share."

Bhagavan never liked begging in his name. He strongly condemned fund collection for the Ashram temple that cost

lakhs of rupees. But who listened to him? However, he used to critically examine the construction that was being done against his wishes, in the middle of the night with the help of a torch light. When the construction was completed, he went to the temple in the night and stood for ten minutes placing his hands on the Sri Chakra that was installed in the sanctum sanctorum. Ritualistic worship, processions, celebrations – Sri Bhagavan did not care for these. Offering coconuts, waving the camphor light (*Harathi)* and sprinkling of flowers were particularly detested by him. When his birthday was celebrated as *Jayanthi*, he was a detached onlooker and sat where he was asked to sit. And yet, when the Harathi was brought to him after service to the Deities, he used to respectfully press the Harathi light to his eyes and wear the *Vibhuthi* (sacred ashes).

When he was sick, he declined the use of medicines. But then, when the devotees were depressed or when they beseeched him, he relented by saying, "All right, give it to me." He swallowed anything that was given to him. The devotees who visited him used to prostrate before him. But Bhagavan did not even turn his head towards them. On occasions however, he, who used to gaze into eternity, suddenly would look at them, converse with them, laugh and make enquiries about their welfare. He had some special concern and soft corner for people who came from far –off places; the elderly who had difficulty in walking and the tiny tots.

